కోటీశ్వరుడు లక్ష్మీపతిగారి ఏకైక పుత్రిక అభీష్ట.

మరో కోటీశ్వరుడు లక్ష్మీప్రసాద్‌గారి ఏకైక పుత్రుడు అభిలాష్.

కోటీశ్వరులిద్దరూ కూడబలుక్కుని వియ్యమందాలనుకున్నారు. హఠాత్తుగా ఓరోజు అభిలాష్ నిన్ను చూడడానికొస్తున్నాడని చెప్పి అభీష్టకు ఒక ఝలక్ ఇచ్చాడు ఆమె తండ్రి లక్ష్మీపతి.

అయితే-

# ట్రిక్

- ప్రఫుల్లచంద్ర




మామూలుగానే అభీష్ట అఖిలేష్‌ని ప్రేమించింది. మామూలుగానే అఖిలేష్ బీదవాడు. బక్క చిక్కిన డొక్కు మాస్టారి కొడుకు.

ఎంత మొత్తుకున్నా లాభంలేక పెళ్లిచూపులకు కూర్చుంది అభీష్ట. అమ్మాయితో మాట్లాడాలి అన్నాడు అభిలాష్. పెద్దలు ఒప్పుకుని వాళ్ళని టెర్రెస్ మీదకు పంపారు.

అక్కడ-

మామూలుకు భిన్నంగా తను అఖిలేష్‌ని



## కోతి నుండి

"అమ్మా మనం కోతి నుండి పుట్టామటగా." అడిగాడు సైన్స్ లెసన్ చదువుకుంటూ దీపూ, తల్లిని.

"మనం కాదురా! కలర్ టీవీ తెచ్చుకున్నామని తెగ విర్రవీగుతుందే పక్కింటి ఆంటీ... వాళ్లు!" కసిగా చెప్పింది తల్లి.

– కె.రాజేశ్వరి (విజయవాడ)

## వ్యాపారం

"సార్ నాకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద లోన్ ఇప్పించండి" అని బ్యాంకు మేనేజర్ని అడిగాడు నిరుద్యోగి.


"లోన్ ఇస్తే ఏం వ్యాపారం చేస్తావు" అడిగాడు మేనేజర్.

"వడ్డీ వ్యాపారం చేసుకుంటాను సార్!"

## వాయిదాలు

"ఏంరా, డైలీ సీరియల్ నిర్మాత కూతురుని చేసుకున్నావు. ఎంత కట్నం తీసుకున్నావురా!" అడిగాడు రాజా స్నేహితుడు రాముని.

"ఆఁ ఏం కట్నంలేరా, మా మామ వాయిదాల మీద ఇస్తున్నాడు."



– చప్పు నాగేశ్వరరావు (పాములవలస)

ప్రేమించానని, వేరే ఎవర్నీ పెళ్లి చేసుకోననీ అభీష్ట తన అభీష్టాన్ని వెల్లడించి ఈ పెళ్లి తప్పించే బాధ్యత అభిలాష్ మీదనే పెట్టిందామె.

అభిలాష్ మొహం జేవురించింది. అతని లెక్కలు అతనికున్నాయి. తండ్రి కోట్లు, మామగారి కోట్లు కలిస్తే కోట్ల జడి వానే. అదీకాక అభీష్టకి ఐశ్వర్యంతోపాటు అందం వుంది, బిజినెస్ మీట్లలో అందమైన భార్య ప్రక్కనుంటే ఎంత గ్లామర్, ఎన్ని లాభాలు! ఆమెను వదులుకోవాలనిపించలేదతనికి.

ఇంటికెళ్లి ఈ విషయమే ఆలోచిస్తుంటే మిత్రుడు సురేంద్ర వచ్చాడు.

అతడు మలబార్లో ఓ రబ్బర్ కంపెనీలో సైంటిఫిక్ ఆఫీసర్. సెలవు పెట్టి ఎంజాయ్ చేయడానికి స్నేహితుని ఇంటికి వచ్చాడు.అతని సమస్య విని అటు నుంచి నరుక్కురావడం బెటరని అఖిలేష్ని వదుల్చుకునే ఉపాయాలు చెప్పాడు సురేంద్ర.

***

మర్నాడు సాయంకాలం వెదుక్కుంటూ మాస్టారింటికి వెళ్లారు ఇద్దరు మిత్రులూ.

ఇంటి ముందు కారు ఆగడం చూసి బయటకొచ్చిన అఖిలేష్కి పరిస్థితి వివరించి "అభీష్టని విడిచిపోవడానికి నీ రేటెంత?" అని అడిగాడు అభిలాష్.

"మీ ధనవంతులకు నోట్ల భాష తప్ప ప్రేమ భాష తెలియదు. మీ ఆస్తి అంతా గుమ్మరించినా నేను అభీష్టను విడిచేదిలేదు" ఖచ్చితంగా చెప్పాడు అఖిలేష్.

దాంతో మాటా మాటా పెరిగి ఆవేశాలు హద్దు మీరాయి.

"చంపి పారేస్తాను రాస్కెల్, ఏమనుకుంటున్నావో?" అరిచాడు అభిలాష్.

కారు డోర్ మీద చేతులు ప్రెస్ చేసి "పోరా! ఈ రాత్రే నువ్వు ఖతం. రేపు సూర్యోదయం చూడవ్" తీవ్రంగా హెచ్చరించాడు అఖిలేష్.

ఆ రాత్రి కాదుగాని రెండురోజులు పోయాక ఒక హోటల్ గదిలో అభిలాష్ శవం కనిపించింది కత్తిపోట్లతో.

పోలీసులు అఖిలేష్ని అరెస్టు చేసారు.

"ఆవేశంలో పిచ్చిపిచ్చిగా ఏదో వాగాడుగానీ మా అబ్బాయి ఈ హత్య చేయలేదు సార్. మీరే రక్షించాలి" చైతన్య చేతులు పట్టుకుని రోదించాడు అఖిలేష్ తండ్రి.

***

ఇనస్పెక్టర్ వేణుని కలిసాడు విక్రం.

"నువ్వు నా ఫ్రెండ్వి కాబట్టి నిజం చెబుతున్నా. అఖిలేష్కి వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాలున్నాయి. హోటల్ గదిలోను, హత్యాయుధం మీద అతని వేలిముద్రలున్నాయి.

అతడు రాత్రి పదిగంటలకు హోటల్కు వచ్చి అభిలాష్ బసచేసిన గది గురించి రిసెప్షనిస్టని అడిగాడు. రాత్రి పది పదకొండు మధ్య హత్య జరిగిందని పోస్టుమార్టం రిపోర్టు చెబుతోంది. నా సర్వీస్లో ఇంత ఈజీగా ఇంత క్లియర్గా వున్న కేసు మరోటి లేదంటే నమ్ము.

అతనికి ఉరిశిక్ష లేదా యావజ్జీవం తప్పదు. నీ మిత్రుడు చైతన్య అతని తరఫున వాదిస్తే మాత్రం జీవితంలో మొదటి ఓటమి రుచి చూస్తాడు" హుషారుగా చెప్పాడు వేణు.

***

"చైతన్యా! ఇది నమ్మలేనంత ఈజీ కేసు అని వేణు చెప్పేది నిజమే అనిపిస్తోంది. ఇంతవరకూ మనకు అపజయంలేదు. ఈ కేసు మనం వదులుకుంటే మంచిదేమో" గంభీరంగా అన్నాడు విక్రం.

చైతన్య ఆలోచిస్తూ ఊరుకున్నాడు.

అభిలాష్ ఆ హోటల్లో ఉన్నట్లు తనకి తెలియనే తెలియదనీ, తను ఆ హోటల్ దరిదాపులకే ఆ రోజు వెళ్లలేదని అఖిలేష్ మొత్తుకున్న విషయం చైతన్యకు జ్ఞాపకం ఉంది. కానీ హత్యా సమయంలో తనెక్కడ ఉన్నదీ చెప్పడానికి నిరాకరించాడు అఖిలేష్.

చైతన్య ఆలోచిస్తూ ఉండగానే కరెంట్ కట్. కొవ్వొత్తి వెలిగించాడు. అది కరుగుతోందిగానీ అతని ఆలోచనలు తరగడంలేదు.


కొవ్వొత్తి ఒక ప్లేటు మీద నిటారుగా ఉంది. అది వెలుగుతుంటే కరిగిన మైనం ప్లేటులో పడుతోంది. యధాలాపంగా విక్రం వేడిగా వున్న ఆ ద్రవంలో వేలు పెట్టాడు. చురుక్కుమంది. వేలు తీసేసాడు. మైనం ఘనీభవించి దానిలో ఆ వేలు ముద్ర పడింది. స్పష్టంగా గీతలు కనిపిస్తున్నాయి.

యధాలాపంగా అటు చూసిన చైతన్య మెదడులో ఏదో మెరిసింది. బాకుతో ఆ వేలి ముద్ర వున్న మైనం పెళ్లగించి తన వేలికి నొక్కాడు.

ఇప్పుడు చైతన్య వేలికి విక్రం వేలిముద్ర.

"మనం ఈ కేసు తీసుకుంటున్నాం" అన్నాడు చైతన్య గంభీరంగా.

అయోమయంగా చూస్తుండిపోయాడు విక్రం.



“హత్య కేసు ఈజీగా వున్నట్లు అనిపిస్తే అందులో ఏదో తిరకాసు వుందన్నమాట” నవ్వేసాడు చైతన్య. మరింత అయోమయంగా చూసాడు విక్రం.

***

కోర్టులో హోటల్ రిసెప్షనిస్టు అంజలి చెప్పిన ప్రకారం-

మూడునెలల క్రితం 25వ తేదీ సాయంకాలం ఐదుకి అభిలాష్ హోటల్‌కొచ్చి డబుల్ రూం తీసుకున్నారు. ఆయన ఒక్కరే వచ్చారు. రూంలోకి వెళ్లిన తరువాత ఆయన బయటకు రానేలేదు. రాత్రి రూంలోకే భోజనం తెప్పించుకున్నారు. అదే రాత్రి పదికి అఖిలేష్ వచ్చి ఆయన రూం నెంబర్ తెలుసుకుని అటు వెళ్లాడు. అఖిలేష్ తిరిగి ఎప్పుడు వెళ్లిపోయాడో తను చూడలేదు. మర్నాడు ఉదయం హోటల్ సిబ్బంది రూం క్లీన్ చేయడానికి వెళ్లినప్పుడు అభిలాష్ శవం కనిపించింది.

చైతన్య లేచి క్రాస్ ఎగ్జామినేషన్ చేయగా-

మూడునెలల క్రితం 25వ తేదీ రాత్రి పదికి అఖిలేష్‌ని మొదటిసారి చూసాననీ, అంతకుముందెప్పుడూ చూడలేదనీ, అప్పుడు కూడా రెండు నిముషాలే మాట్లాడానని చెప్పింది అంజలి.

“ఆ రెండు నిముషాల్లో అఖిలేష్ నవ్వాడా?” అడిగాడు చైతన్య.

“నవ్వవలసిన అవసరం ఏముంది? నవ్వలేదు.”

విజిటర్స్‌లో కూర్చున్న ఒకతనిని లేపి “మీరెప్పుడైనా అతడిని చూసారా?” అడిగాడు చైతన్య.

కాస్త ఆలోచించి ఎప్పుడూ చూడలేదని చెప్పింది అంజలి.

కానీ అతడు మూడునెలల క్రితం అదే హోటల్‌లో బసచేసి అంజలితో ఒకటి రెండుసార్లు మాట్లాడాడని చెప్పాడు అతడు.

“మీ హోటల్‌లో బసచేసి రెండుసార్లు మాట్లాడిన వ్యక్తినే మీరు గుర్తించలేకపోయారు. మరి అఖిలేష్‌ని ఎలా గుర్తుంచుకున్నారు?”

బోనులో అంజలి ఇబ్బందిగా చూసింది. చివరకు “అఖిలేష్ పై వరుస దంతాల్లో రెండింటి మధ్య సందు వుంది. అందువల్ల గుర్తించగలిగాను” అంది.

ఈసారి అఖిలేష్‌ని బోనులోకి రప్పించి మాట్లాడించాడు చైతన్య. అతడు మాట్లాడుతుంటే పెదవులు కదులుతున్నాయిగానీ దంతాలు కనిపించలేదు.

“యువరానర్! కొందరు మాట్లాడేటప్పుడు దంతాలు కనిపిస్తాయి. మరికొందరు నవ్వినప్పుడు మాత్రమే దంతాలు కనిపిస్తాయి. ముద్దాయి నవ్వలేదని సాక్షి అంజలి చెప్పారు. అందువల్ల ఆమెకు అతని దంతాల మధ్య సందు కనిపించే అవకాశమేలేదు. ప్లీజ్ నోట్ దిస్ పాయింట్ యువరానర్” చెప్పాడు చైతన్య.

తరువాత బోనులోని అఖిలేష్‌ని నవ్వించాడు చైతన్య. దంతాలన్నీ కనిపించేటట్టు పెదవులు సాగదీసి అతడు నవ్వుతుంటే... ఆశ్చర్యం! అతని దంతాల మధ్య సందులేదు.

అంజలిని మళ్ళీ బోనులోకి రప్పించి “మీరు ఆ రాత్రి పదికి చూసిన వ్యక్తి ఇతడూ ఒకరేనా?” గద్దించాడు చైతన్య.

“ఒక్కరే అని ఖచ్చితంగా చెప్పలేను” నీరసంగా అంది అంజలి.

***

వాయిదా పడిన కోర్టు సమావేశం కాగానే ఇనస్పెక్టర్ వేణుని క్రాస్ చేస్తూ-

“హత్య జరిగిన రాత్రి అఖిలేష్ హోటల్‌కి వచ్చాడని చెప్పడానికి సాక్ష్యాలు లేవని నేనంటాను. మీరేమంటారు?” అడిగాడు చైతన్య.

“అంజలి ముద్దాయిని గుర్తించడంలో పొరబడి వుండవచ్చు. కానీ ముద్దాయి వేలిముద్రలు హత్యా ప్రదేశంలోనూ, హత్యాయుధం మీదా ఉన్నాయి. ముద్దాయి హోటల్‌కి రాకపోతే అతని వేలిముద్రలు అక్కడ లభించదుకదా!”

“ఆ సంగతి తరువాత చూద్దాం. కానీ ముద్దాయి హోటల్‌కి వచ్చినట్లుగానీ, అతడు హతుని గదిలోకి వెళ్లినట్లుగానీ చెప్పే సాక్షులు లేరు. అవునా? కాదా?” గద్దించాడు చైతన్య.

సాక్షులు లేరని ఒప్పుకోక తప్పలేదు ఇనస్పెక్టర్‌కి.


“మీరు మద్యం సేవిస్తారా?” హఠాత్తుగా అడిగాడు చైతన్య.

“నా జీవితంలో ఎప్పుడూ మద్యం ముట్టుకోలేదు” సగర్వంగా చెప్పాడు ఇనస్పెక్టర్.

“పోనీ మద్యం సీసా, గ్లాసుల్ని ముట్టుకున్నారా ఎప్పుడైనా?” విజిటర్స్ గొల్లున్న నవ్వారు.


ఇనస్పెక్టర్ వేణు కొరకొరా చూస్తూ “లేదు” అన్నాడు.


చటుక్కున వెనక్కి తిరిగి బ్రీఫ్ కేస్‌లోంచి ఖాళీ మద్యం సీసా, గ్లాసు తీసి చూపిస్తూ “మరి వీటిమీదకు మీ వేలిముద్రలెలా



## సరికొత్త డ్యాన్సులు

డ్యాన్స్ అంటే ఇష్టపడని వారెవరుంటారు. కాస్త డ్రమ్స్ మోత వినగానే చకచకా కాళ్ళు కదుల్తాయి మనకైతే. యుథియోఫియాలో సరికొత్త డ్యాన్సులు మొదలయ్యాయి. ఏ పార్టీ జరిగినా, అత్యాధునికంగా తయారయి వచ్చి డ్యాన్స్ చేస్తారు. శీతాకాలం చీకటి పడితే చాలు, పొగనిండిన, హుషారెత్తిన ఈ ‘స్పిన్నింగ్ స్వాల్’ అనే అదో టైప్ డ్యాన్స్ మొదలవుతుంది. మగవాళ్ళు తాగుతుంటే, ఆడవాళ్ళు డాన్స్ చేస్తుంటారు. ఈ నూతన నృత్యానికి మరిన్ని హంగులు దిద్ది ఇప్పుడది ఫ్యాషన్‌గా మారింది. ఇప్పుడో ట్రెండ్ సృష్టించే ఈ డ్యాన్స్ మరి కొద్దిరోజుల్లో మన దేశానికి దిగుమతి అయినా ఆశ్చర్యం లేదండీ.





వచ్చాయి?" నాటకీయంగా అడిగాడు చైతన్య.

"అసంభవం! నేనెప్పుడూ వాటిని ముట్టుకో లేదు" దృఢంగా చెప్పాడు ఇనస్పెక్టర్.

వాటిని వేలిముద్ర నిపుణుల పరీక్షకు పంపి కోర్టు వాయిదా వేసాడు జడ్జి.

కోర్టు మళ్ళీ సమావేశం అయినప్పుడు వాటి మీది వేలిముద్రలు ఇనస్పెక్టర్ వేణువే అని నిర్ధా రించాడు నిపుణుడు.

తను వాటిని ముట్టుకోకపోయినా తన వేలిము ద్రలు వాటిమీద ఎలా వచ్చాయో చెప్పలేక తిక మకపడ్డాడు ఇనస్పెక్టర్.

అతనికేకాదు, అందరికీ అయోమయంగా వుంది. ఆ చిక్కుముడి విప్పడానికి పూనుకు న్నాడు చైతన్య.

"యువరానర్! నా మిత్రుడు కరిగిన కొవ్వొత్తి ద్రవంలో వేలు పెట్టినప్పుడు నాకొక ఐడియా వచ్చింది. దానికి రూపకల్పనే ఇది" అంటూ బ్రీఫ్‌కేస్‌లోంచి గ్లవ్స్ తీసి తన చేతులకు తొడు క్కుని కుడి చేతి వేళ్ళు ఇనస్పెక్టర్‌కి, జడ్జికి కని పించేట్టు చేయి పైకెత్తి చూపించాడు. ఆ గ్లవ్స్ వేళ్ళకి వేలిముద్రలు అంటించబడి వున్నాయి.

"యువరానర్! నేనెవరి ద్వారా ఎలా చేయిం చాను అనేది అప్రస్తుతం. కానీ నేను ఇనస్పెక్టర్ గారి వేలిముద్రలు సేకరించి వాటిని సాఫ్ట్ రబ్బర్ మీదకు బదలాయించి ఆ రబ్బరు ముక్కల్ని ఈ గ్లవ్స్‌కి అంటించాను. ఇప్పుడు నేనీ గ్లవ్స్ ధరించి దేన్ని ముట్టుకుంటే దానిమీద ఇనస్పెక్టర్‌గారి వేలి ముద్రలు పడతాయి" అని నవ్వేసాడు.

అందరూ విస్తుపోయారు. ముందుగా తేరు కున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్-

"యువరానర్! ఇది పచ్చిమోసం! దగా! ఒకరి వేలిముద్రలు ఇంకొకరు ఉపయోగించడం ఫోర్జరీ లాంటిదే. శిక్షార్హమైన నేరం" అరిచాడు.

"ఒక పాయింట్‌ని నిరూపించడానికి ఇలా చేసా నుగానీ ఇనస్పెక్టర్‌గారిని ఇరికించడానికి కాదు. ఇది మోసం, దగా అయితే తప్పకుండా నామీద కేసు పెట్టండి ప్రాసిక్యూటర్‌గారూ. మీకు అడ్డే మిటి?"

ప్రాసిక్యూటర్ అభ్యంతరాన్ని పట్టించుకోని జడ్జి "డిఫెన్స్ లాయర్ చెప్పదలచుకున్న పాయింట్ ఏమిటో చెప్పవచ్చు" అ న్నాడు.

"యువరానర్! నేర పరిశోధనలో వేలిముద్ర పాత్ర ముఖ్యమైనదే. వేలిముద్ర కనిపిస్తే చాలు అక్కడ మనిషి వున్నట్టే అని భావించేవాళ్ళం. అయితే టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో నేరస్థులు తెలివి మీరి టెక్నాలజీని చక్కగా ఉపయోగించుకుంటు న్నారు. వారి తెలివితేటలకు ధీటుగా పరిశోధకుల ఆలోచనలూ, పద్ధతులూ మారాలి. ఇనస్పెక్టర్ వేణు చేతితో తాకనైనా తాకని వస్తువులపై అతని వేలిముద్రలున్నాయి.

కాబట్టి ఇకమీదట వేలిముద్రలు తిరుగులేని సాక్ష్యం కాబోవు. నా క్లయింట్ హోటల్‌కి వెళ్లిన ట్టుగాని, హతుని గదిలో ప్రవేశించినట్టుగాని చూసిన వాళ్లెవ్వరూ లేరు.

కేవలం వేలిముద్రలనుబట్టి అతడక్కడ ఉన్నా డని నిర్ధారించలేం. వాటిని ఎవరో అక్కడ ప్లాంట్ చేసి ఉండొచ్చు. కనుక నా క్లయింట్‌ని విడుదల చేయవలసినదిగా కోరుతున్నాను."

***

జైలునుంచి విడుదల కాగానే చైతన్య, విక్రం ఆఫీసుకొచ్చి వాళ్ళకి కృతజ్ఞతలు చెప్పకుని నవ్వాడు అఖిలేష్. అతని దంతాల మధ్య సందు స్పష్టంగా కనిపించింది విక్రంకి. అతడు వెళ్లిపో యాక అయోమయంగా తల పట్టుకుని కూర్చుండిపోయిన విక్రం భుజం తట్టాడు చైతన్య.

"అతని దంతాల మధ్య సందు వున్నట్టా? లేనట్టా? ఇంతకూ హంతకుడెవరు?" అనుమా నంగా చూస్తూ అడిగాడు విక్రం.

"మూడునెలల క్రితం యధాలాపంగా చూసిన వ్యక్తిని గుర్తు పెట్టుకునే నైపుణ్యం అంజలికి లేదు. అసలామె అఖిలేష్‌ని చూడనేలేదు. కానీ అతని దంతల మధ్య సందు గురించి చెప్పిందంటే ఆ విషయం ఆమెకెవరో చెప్పి ఉండాలి.

అఖిలేష్‌తో ఘర్షణ పడినప్పుడు అతని పళ్ళ మధ్య సందుని అభిలాష్, సురేంద్ర చూసి వుంటారు.

ఆ విషయం అంజలికి చెప్పవలసిన అవసరం అభిలాష్‌కి లేదు. నా అనుమానం సురేంద్ర మీదనే. పైగా అతడు రబ్బర్‌కి సంబంధించిన సైంటిస్ట్ కూడా."

"అయితే కోర్టులో అఖిలేష్ దంతాల మధ్య సందు కనిపించలేదు. అదెలా సాధ్యం?"

"ఓ అదా! అంజలిని కన్‌ఫ్యూజ్ చేయడానికి చిన్న ట్రిక్ ఉపయోగించాం. ఆ ట్రిక్ ఏమిటో నువ్వే ఆలోచించు. డిటెక్టివ్‌వి కదా" గలగలా నవ్వేశాడు చైతన్య.

★



## ఆశల చక్రవర్తి

'గులాబీ', 'సత్య', 'ప్రేమకు వేళాయెరా' చిత్రాల హీరో జె.డి.చక్రవర్తి గుర్తున్నాడా? తన కొత్త చిత్రం 'కాశీ'పై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడీ గడ్డంబాబు. 'జె.డి చక్రవ ర్తిని నెగెటివ్ పాత్రలో చూడాలనుకుంటున్న వారిని ఈ చిత్రం సంతృప్తి పరుస్తుంది. నా సరసన కీర్తిచావ్లా నటిస్తోంది చిత్రంలో. సంప్రదాయానికి అద్దం పట్టే పాత్రలో కీర్తి ఎంతో బాగా నటిస్తోంది' అంటున్నాడు చక్రవర్తి. లక్ష్మీ శ్రీనివాస్ దర్శకత్వం వహి స్తున్న ఈ చిత్రంలో కామెడీ నటుడు బ్రహ్మా నందం ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాడు. తన ముందు చిత్రాల కన్నా 'కాశీ' మంచి చిత్రం అవుతుందంటున్నాడు. జె.డి ఆశ నెరవేరా లని మనమూ ఆశిద్దాం.

